

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 09 జూన్ 2024 పేజీలు : 04


# టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన మాజి మంత్రి పల్లె



టిడిపి రాష్ట్ర కార్యలయంలో అచ్చెనాయుడుని కలిసిన మాజిమంత్రి పల్లె



రామోజిరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజి మంత్రి పల్లె

**పుట్టపర్తి రూరల్ జూన్ 08 ప్రభాతవార్త**

విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యలయంలో శనివారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడును పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాజి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు 175 అసెంబ్లీ స్థానాలకు కాను అత్యధికంగా 164 స్థానాలను ఈ ఎన్నినకల్లో కైవసం చేసుకొవడం ఎంతో శుభపరిణామం అని మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గతంలో ఎన్నడూ లేనంతంగా టిడిపి ఇంత స్థాయిలో ప్రభంజనం సృష్టించిన చరిత్ర లేదని అందుకు ముఖ్యకారణం టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ బాబు ఏపి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు కృషితో వారి నాయకత్వం ఈ ఎన్నికల్లో ఏపిలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించిందని కొనియాడారు.టిడిపి ప్రజల పార్టీ అని అన్నారు.రాష్ట్రానికి ఒక దశ దిశా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.టిడిపి కేంద్ర కార్యలయంలో ఈనాడు అధినేత రామోజిరావు చిత్ర పటానికి మాజి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

# కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయాం

**- రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు - మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు**



రామోజీరావు కుటుంబ సభ్యులతో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 8 ప్రభాతవార్త బ్యూరో**

రామాజీరావు మృతి రెండు రాష్ట్రాలకు తీరని లోటని, వ్యక్తిగతంగా మా కుటుంబానికి చాలా నష్టం అని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు పేర్కొన్నారు. ఈ నాడు సంస్థల అధినేత రామోజీరావు మరణించిన విషయం తెలుసుకున్న వెంకటనే వారు హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీకి వెళ్లారు. అక్కడ రామోజీరావు పార్థివ దేహాన్ని సందర్శించి సునీత కంట తడిపెట్టుకున్నారు. అనంతరం వారు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా కుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందన్నారు. ఎప్పుడు వచ్చినా ఎంతో ఆప్యాయంగా పలకరించే వారన్నారు. తెలుగు రాష్ట్రాలకు ఆయన మరణం తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. ఆయన ఆలోచనలు రాబోయే తరాలకు, మంచి సమాజ స్థాపనకు ఆదర్శంగానిలుస్తాయన్నారు.

# నారా లోకేష్, అచ్చెన్నాయుడులను కలిసిన ఉమ్మడి అనంత నేతలు



నారాలోకేష్, అచ్చెన్నాయుడులతో ఉమ్మడి అనంత నేతలు

**అనంతపురం అర్బన్, జూన్ 8 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలుపొంది ఈ నెల 12వ తేది నాల్గవసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్న శుభ సందర్భంగా శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, బెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎ జనార్ధన్, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ రవీంద్ర(నాని)లను ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వడ్డె సిమెంట్ పోలన్న, సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన ప్రజలు అంతమొందించి, చంద్రబాబు పాలనకు పట్టం కట్టారన్నారు. ఈ నెల 12వ తేదిన సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# టాటా ఏస్ వాహనం, ద్విచక్రవాహనం ఢీ

**- కత్రిమల విఆర్‌ఓ అమర్‌నాథ్ అక్కడికక్కడే మృతి**

**- అమర్‌నాథ్ మృతదేహాన్ని సందర్శించిన గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి**



అమర్‌నాథ్ మృతదేహాన్ని సందర్శిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి



మృతి చెందిన విఆర్‌ఓ అమర్‌నాథ్

**పామిడి, జూన్ 08 ప్రభాతవార్త**

టాటాఏసి ద్విచక్రవాహనం డీ కొన్న సంఘంటలో కత్రిమల విఆర్‌ఓ అమర్‌నాథ్ (38) అక్కడికక్కడే మృతి చెందారు.

గార్లదిన్నె మండలం కల్లూరు అగ్రహారం వద్ద శనివారం ఈసంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి స్థానికులు అందించిన వివరాలిలావున్నాయి. గార్లదిన్నె మండలం కమళాపురం గ్రామానికి చెందిన అమర్‌నాథ్ గత ఏడేళ్ళుగా పామిడి మండలం కత్రిమల విఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్నాడు. అమర్‌నాథ్‌కు భార్య కుమార్తె ఉన్నారు. పామిడిలో పనులు ముగించుకుని ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరిన అమర్‌నాథ్‌ను కల్లూరు అగ్రహారం వద్ద ఎదురుగా వేగంగా దూసుకొచ్చిన టాటాఏసి వాహనం అదుపుతప్పి డీ కొని బోల్తా పడిందన్నారు. సంఘటనలో అమర్‌నాథ్ అక్కడికక్కడే మృతి చెందగా బోల్తా పడిన టాటాఏసి వాహనంలోని కూలీలు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన గార్లదిన్నె పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం అమర్‌నాథ్ మృతదేహాన్ని పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి, పామిడి డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నిజామ్, విఆర్‌ఓలు, కార్యాలయ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ప్రభుత్వాసుపత్రి పోస్టుమార్టం గదిలోని అమర్‌నాథ్ మృతదేహాన్ని సందర్శిచి శ్రద్ధాంజలి ఘటించారు.

కత్రిమల విఆర్‌ఓ అమర్‌నాథ్ తోటి ఉదోగులతో కలివిడిగా ఉంటూ విధినిర్వాహణలో అంకితభావంతో ముందుకెళ్తున్నారని ఆయన ప్రమాదంలో మృతి చెందటం మమ్మల్ని ఎంతగానో కలిచి వేసిందని ఆర్డీఓ శ్రీనివాసులరెడ్డి, పామిడి డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నిజామ్ తెలియజేశారు.

అమర్‌నాథ్ మృతి బాధాకరం అంటూ మృతుని భార్య కుటుంబ సభ్యులను పరామర్శించిన వారు ప్రభుత్వం నుండి అందాల్సిన వాటిని త్వరతగతిన అందించటానికి చర్యలు తీసుకుంటామని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# అనంత అభివృద్ధికి అధికారులు సహకరించాలి

**- వరద నిర్వహణపై 72 గంటల్లోగా కార్యాచరణ చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 8 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నగరపాలక సంస్థ పరిధిలోని అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. వరద నిర్వహణలో భాగంగా భారీ వర్షం వచ్చి ఎక్కువ నీరు వస్తే ఎక్కడ నుండి ఎక్కడికి పోతుంది, ఎక్కడ ప్రభావింత అవుతుంది అనే దానిపై వచ్చే 72 గంటల్లోగా కార్యాచరణ తయారు చేయాలన్నారు. నగరంలోని నడిమివంక, మరువవంకలు, డ్రైనేజి వ్యవస్థపై నగరపాలక సంస్థ కమీషనర్ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్‌డి, ఎస్‌ఇ, టౌన్‌ప్లానర్, డిపిఒ, తహశీల్దార్, తదితరులు పాల్గొనాలన్నారు. నడిమివంక, మరువవంకలు వెళ్లే ప్రాంతంపై పరిశీలించి ఎక్కడ చెత్త వుండేందుకు వీలు లేకుండా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వంకల్లో చెత్త తొలగించేందుకు పలుచోట్ల మట్టి వేసి దారి ఏర్పాటు చేయాలన్నారు. నగరపాలక సంస్థ చుట్టూ ఉన్న పంచాయతీలతో సమన్వయం చేసుకుని అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో కూడా డ్రైవ్ ద్వారా డ్రైనేజీలను పరిశీలన చేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో మున్సిపల్ కమీషన్ ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించాలని, ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. సీజన్ నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. ఈ విషయమై కంట్రోల్ రూమ్ నుండి మానిటర్ చేయాలన్నారు. కీలకమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐఈసి మెటీరియల్‌ను ప్రదర్శించాలన్నారు. నీటి నిల్వ వున్న చోట్ల ఆయిల్ బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ చేయించాలని, జూలై, ఆగస్టు నుండి మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు మొదలయ్యే అవకాశాలు వున్నాయని ఇందుకోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వీధి దీపాలు ఎక్కడైనా పనిచేయకపోతే వాటిని పనిచేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన దగ్గుపాటి ప్రసాద్‌కు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

నడిమివంక, మరువవంక ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

నగరంలోని నడిమివంక, మరువవంక ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని నడిమివంక, మరువవంక వెళ్లే ప్రాంతాల్లో పలుచోట్ల ఎక్కడికక్కడ చెత్త పేరుకపోయిందని, నగరంలో ఆ వంకలు మూడు కిలోమీటర్ల మేర వెళుతుండగా భారీ వర్షాల వల్ల వరదలు వచ్చినప్పుడు వంకలు బ్లాక్ అయి నీరు పైకి వచ్చి కాలనీల్లోకి చేరుతున్నాయన్నారు. ఆయా వంకలపై ఆక్రమణలు ఎక్కువగా వున్నాయని వంకలపై నిర్మాణాలు కట్టారని, ఆక్రమణలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో మున్సిపాలిటీల తరుపున ఒక లక్ష మొక్కలను నాటించాలని, వాటిని సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్‌డి పివిఎస్ఎన్ మూర్తి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, పబ్లిక్ హెల్త్ డిఎస్ఇ రామ్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ఫైల్ ఆఫీసర్ లింగమయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువత..

**- మూలం ఎక్కడున్నా..విద్యార్థులే టార్గెట్.. - పిల్లల పట్ల తల్లిదండ్రులదే బాధ్యత..**

**- కఠిన చర్యలు తీసుకుంటాం.. మడకశిర సీఐ మనోహర్**

**మడకశిర టౌన్, జూన్ 8 ప్రభాతవార్త**

విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్దులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధజంచాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు పట్టణానికి, గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మడకశిర పట్టణంలోని హిందూపురం రోడ్డులో ప్రైవేట్ కళాశాల సమీపంతోపాటు పరిససర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు. గంజాయి మాఫజయా ఇంటం, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్నగుట్టలను, హిందూపురం రోడ్డులోని ఓ ప్రైవేట్ కళాశాల సమీపాలలో అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇటీవల స్థానిక మడకశిర పోలీస్‌స్టేషన్‌లో గతంలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ, శేషగిరి హిందూపురం రోడ్డులోగల ఈ రూరల్‌ప్రైవేట్ కళాశాల వద్ద విద్యార్థులకు గంజాయి మత్తులో చెడగొడుతున్న కొంత మంది యువతను అదుపులోకి తీసుకొని కఔన్సిలింగ్ ఇచ్చి వదిలేసినట్లు సమాచారం. అయినా ఇప్పటికి కూడా ఆ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఓల్డ్ గర్ల్స్ స్కూల్ సమీపంలో అదే విధంగా డ్వామా పిడి ఆఫీస్ వెనుక ఉన్నటువంటి వాగులో యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.




సిగరేట్‌లో తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన య ఉవకులు నేరాలకు అలవాటుపడిపోతున్నారు.

**మత్తే ప్రమాదం..**

ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరానిపాట్లు పడుతున్నారు.

**తల్లిదండ్రులదే బాధ్యత..**

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా ఎవరితో తిరుగుతున్నారు. ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం.. మడకశిర సీఐ మనోహర్**

గంజాయికి బానిసలు అవుతున్న యువత చెడువ్యసనాలు పట్టకుండా తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఐ మనోహర్ అన్నారు. యువత తమ ఉజ్వల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని ఆయన కోరారు. గంజాయి రవాణా చేసిన, అమ్మినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వీటిపై సమాచారం తెలిస్తే నెంబర్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పిల్లలు గంజాయికి బానిసలుగా మారినట్లైతే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు అవగాహన చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు.


గ్రామాలలో ప్రశాంతంగా జీవించండి

- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు.. ఎస్పీ మాధవరెడ్డి

2

అలరించిన పరిపూర్ణావతారి శ్రీసత్యసాయి నృత్యరూపకం

రామోజీరావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

## రామోజీరావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, జూన్ 8 ప్రభాతవార్త



రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొని వచ్చి గ్రామీణులకు సైతంపత్రికను అందుబాటులోకి తెచ్చి చైతన్య పరుస్తు వచ్చిన రామోజీ గ్రూప్ సంస్థల అధినేత ఈ నాడు పత్రిక రామోజీరావు మృతి సభ్య సమాజానికి తీరని లోటని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పేర్కొన్నారు. ఎంఎస్.రాజు మంగళగిరిలో ఉన్న పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. అలుపెరుగని అక్షర యోధుడు జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతతో రామోజీరావు మరణించడం బాధాకరమన్నారు.

## చరిత్ర మరిచిపోలేని వ్యక్తి రామోజీరావు



రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తేదేపా నేతలు

పెనుకొండ, జూన్ 8 ప్రభాతవార్త

చరిత్ర మరిచిపోలేని వ్యక్తి రామోజీరావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం రామోజీరావు మరణించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనంపాటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జర్నలిజంలో ఆయన కలం పట్టుకుంటే తిరుగులేనిదని, ఎంతో మంది ఆయనను బెదిరించిన ఆధరని బెదరని వ్యక్తి రామోజీరావు అన్నారు. తన జీవితకాలంలో ఎన్నో ఆటుపోట్లుఎదురైనా ఒక యోధుడిగా పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రామోజీరావు మృతి బాధాకరమని తెదేపా నాయకులు అన్నారు. వారి కుటుంబానికి భఘవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, మాజీ జడ్పిటిసి వెంకటరాముడు, శ్రీనివాసులు, మాజీ ఎంపిపి కేశవయ్య, నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, శ్రీరాములు యాదవ్, మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరయోధునికి అశృనివాళులు



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

ముదిగుబ్బ, జూన్ 8 ప్రభాతవార్త

అక్షరయోధుడు, ఈటివి సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరనిలోటని మండల టిడిపి కన్వీనర్ ప్రభాకర్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ కూడలిలో రామోజీరావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి మండల కన్వీనర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ రామోజీరావు 1962లో పత్రికారంగంలో ప్రవేశించి ఎన్నో సంస్థలను ఏర్పాటు చేసి వేల సంఖ్యలో ఉపాధి కల్పించిన మహోన్నతవ్యక్తి అన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయస్థాయిలో ఈటివి, ఫిల్మ్‌సిటీ నిర్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం తీసుకరావడంలో ఆయన కృషి ఎంతో వుందన్నారు. పారిశ్రామికవేత్తగా ఎన్నో లక్షల మందికి ఉపాధి చూపించిన రామోజీరావు మరణం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వినోద్‌బాబు, పుల్లప్ప, చిన్నకోట రాజా, సోము, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన పరిపూర్ణావతారి శ్రీసత్యసాయి నృత్యరూపకం



సాంప్రదాయ నృత్యం చేస్తున్న బాలవికాస్ విద్యార్థులు.

పుట్టపర్తి రూరల్ జూన్ 08 ప్రభాతవార్త

పుట్టపర్తి పర్తియాత్రలో భాగంగా పుట్టపర్తి ప్రశాంతినిలయానికి విచ్చేసిన అనంతరపురం భక్తుల శనివారం కార్యక్రమాలు ప్రశాంతినిలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు రామచంద్రమూర్తి సేవాసంస్థల ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం అనంతపురం జిల్లాకు చెందిన బాలవికాస్ విద్యార్థుల పరిపూర్ణావతారి శ్రీసత్యసాయి అను అద్భుతమైన నృత్యరూపకం ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ నృత్య రూపకం భక్తులను ఎంతగానో అకట్టుకొంది. అనంరం సాయి భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది అనంతపురం జిల్లా భక్తులతో పాటు బాలవికాస్ చిన్నారు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న సర్వసభ్య సమావేశం

కొత్తచెరువు జూన్ 08 ప్రభాతవార్త

స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో ఈనెల ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఇన్చార్జ్ ఎంపిడిఓ సిద్దారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు ఎంపిటీసిలు సర్పంచ్‌లు, తప్పక హాజరుకావాలని సూచించారు.

## ప్రజలు ఐక్యమత్యంతో జీవించాలి



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ విష్ణు

రామగిరి, జూన్ 8 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ విష్ణు శనివారం రామగిరి మండలంలోని కుంటిమద్ది, పోలేపల్లి గ్రామాలను సందర్శించి గ్రామస్తులతో మాట్లాడుతూ.. ఎలక్షన్స్ కౌంటింగ్ అయిపోయిన సందర్భంగా ప్రజలు ఐక్యమత్యంగా ఉండాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ఎటువంటి గొడవలు చేసుకోరాదని, ప్రజాశాంతికి భంగం కలిగించరాదని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయరాదని అట్లు చేసిన వారిపై చట్టపరమైన క్రిమినల్‌కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయనతోపాటు రామగిరిఎస్ఐ తదితర సిబ్బంది ఉన్నారు.

## సీనియర్ నాయకులకు సన్మానం



టిడిపి నాయకులను సన్మానించిన దృశ్యం

లేపాక్షి, జూన్ 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా నందమూరి బాలకృష్ణ మూడవసారి విజయం సాధించడంతో మండల కేంద్రమైన లేపాక్షిలోని పిలిగుండ్ల కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అన్నప్ప, మారేష్‌ల నేతృత్వంలో జరిగిన వేడుకల్లో మండల టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, సిటీ ఆంజనేయులు, అంజి, జిఎం నరసింహులు, బుల్లెట్ రవి, డిష్ మంజు, గోవిందు, లక్ష్మినారాయణ, ఎన్‌బికె మూర్తి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ మరణం కలిచివేసింది

గోరంట్ల జూన్ 08 ప్రభాతవార్త



రామోజిరావు మరణం కలచివేసిందంటూ శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధి అంకితభావంతో కష్టించి సనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనడానికి రామోజిరావు మరణవార్త చాలా బాధాకరం తన పరిశ్రమల వల్ల కానీ ఫిల్మ్‌సిటీ వల్లకాని మార్గ దర్శి చిట్స్ సంస్థ ద్వారా కానీ ఆయన కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పించిన స్ఫూర్తి దాత ఈనాడు పత్రిక ద్వారా ఈటీవి ద్వారా తన ఇంటి పేరు ఈనాడు రామోజిరావుగా చేసుకొని ప్రజలకు ప్రభుత్వానికి ఒక నిజమైనా వారధిలా ఉన్న ఆయన వారసత్వం మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఆయన కుంటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుండని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.

## కుక్కల దాడిలో గాయపడిన జింక మృతి

గోరంట్ల జూన్ 08 ప్రభాతవార్త



మృతి చెందిన జింక మృతదేహం

గోరంట్ల మండలలోని పులేరు గ్రామ సమీపాన కుక్కల దాడిలో జింక తీవ్రంగా గాయపడినట్లు సమాచారం అందడంతో అటవీ శాఖ సిబ్బంది సదరు కృష్ణ జింకను గోరంట్ల పశు వైద్యాధికారి గాయపడిన కృష్ణ జింకకు చికిత్స నిర్వహిస్తుండగా కొంత సమయానికే కృష్ణ జింక చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో పోస్టుమార్టం నిర్వహించి దహనం చేసినట్లు అటవీ శాఖ అధికారి కె రాహుల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు తెలిపారు.

## గుత్తిలో ఘనంగా ఉరుసు



గంధోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని నమాజ్ కట్ట సమీపంలో వెలసిన హాజరత్ షా బాబాసయ్యద్ రసూల్ ఖలందర్ ఉరుసు ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు గంధోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు చక్కెర చదివింపులు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాబకాష్, దాదాఖలందర్, సాదిక్‌వలి పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘననివాళి



రామోజీరావుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 8 ప్రభాతవార్త

స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం పత్రికాధిపతి రామోజీరావు మరణం పట్ల ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పత్రికాధిపతిగా, దర్శక, నిర్మాతగా, వాణిజ్యరంగంలో రామోజీ ఫిల్మ్‌సిటీ ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన మరణం పత్రికారంగానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ బద్రివలి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు కరిడికొండ సూరి, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు కోనంకి కృష్ణ, మాజీ సర్పంచు శ్రీనివాసచౌదరి, రవితేజ నారాయణస్వామి, కెవెన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న సాకే ఓబులేసు

ధర్మవరం రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయిజిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు జన్మదిన వేడుకలు అభిమానులు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. భారతీయ జనతా పార్టీలో విద్యార్థి దశ నుంచి యువ మోర్చా నాయకులుగా, పార్టీలో పలు పదవులు చేపట్టి ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షునిగా విధులు నిర్వర్తిస్తూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం బిజెపి కూటమి అభ్యర్థిగా తక్కువ సమయంలో బలమైన ప్రత్యర్థిపై బరిలో నిలబడిన సత్యకుమార్ యాదవ్ గెలుపుకు అందించి తన వంతు కృషి చేసిన రాష్ట్ర, కేంద్ర పార్టీ నాయకులతో మన్ననలు పొందారు. ఈ తరహాలోనే జరగబోవు రోజుల్లో పార్టీ కోసం శ్రమించి పార్టీ అభివృద్ధికి దోహదపడుతూ.. పార్టీలో కీలక పదవులు సాధించి మరింత అత్యున్నత స్థాయికి ఎదగాలని పార్టీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, గుండా పుల్లయ్య, లాయర్ చంద్రమౌళి, గొట్లూరు చంద్ర, జల్లా కార్తిక్, నాగబూషణ తదితర నాయకులు, కార్యకర్తలు, అధిక స్థాయిలో పాల్గొన్నారు.

## రామోజీ మృతి తెలుగు జాతికి తీరని లోటు

- చేనేత జాతీయ సభ్యులు సంకారపు జయశ్రీ



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, జూన్ 8 ప్రభాతవార్త

అభ్యుదయ మార్గదర్శి, ఈనాడు పత్రిక సంస్థ చైర్మన్, రామోజీ గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు (88) మృతి తెలుగు జాతికి తీరని లోటని, ఓ మంచి వ్యక్తిని పత్రికా రంగం సినీ రంగం కోల్పోవడం నిజంగా బాధాకరమని చేనేతజాతీయ సభ్యురాలు సంకారపు జయశ్రీ రిటైర్డ్ కంటి అంధత్వ నివారణ అధికారి డాక్టర్‌సంకారపు నరసింహులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎన్జీఓ హోంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభ పాత్రికేయులతోపాటు జయశ్రీ డాక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత రామోజీరావు చిత్రపటానికి అందరూ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జయశ్రీ డాక్టర్ నరసింహులు దంపతులు మాట్లాడుతూ.. రామోజీరావుతో తమకు పరిచయాలను చెబుతూ, మద్యపాన నిషేదంలో మూడు సంవత్సరాలుపాటు వారితోపాటు పని చేయడం ఎంతో సంతషాన్నిచ్చిందన్నారు.

## మార్గదర్శకునికి టిడిపి శ్రేణుల నివాళి



రామోజీరావుకు నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

బత్తలపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

విభిన్న రంగాల్లోఅనేక మందికి మార్గదర్శకునిగా నిలిచిన రామోజీరావు మృతి పట్ల టిడిపి నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి నివాళులర్పించారు. శనివారం తెల్లవారుజామున అక్షరశిల్ప రామోజీరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. రామోజీరావు మృతిచెందిన విషయం తెలిసిన బత్తలపల్లి టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సురేంద్ర˘నాయుడు, నెట్టెం రమణ, బోయపాటి రాము, ఐటిడిపి హరి, రంగా నాయుడు, నాగేంద్ర, శేషు, హరి, నాగప్ప తదితరులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రామోజీరావుకు అనేక మంది అభిమానులున్నారన్నారు. పత్రికా రంగంతో పాటు, టివి రంగం, చలనచిత్ర రంగంతో పాటు అనేక సంస్థలు స్థాపించి వేలాధి మందికి ఉపాధి కల్పిస్తున్న దిగ్గజ వ్యాపారవేత్త అన్నారు. రాజకీయ రంగంలోనూ తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్న ఘనుడన్నారు. ఆయన మృతి అన్ని రంగాల ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన అనేక మంది యువ పారిశ్రామి కులకు ఆదర్శమన్నారు. బహుముఖ ప్రజ్ఞాశీలిగా పేరు ప్రఖ్యాతులు గడించిన రామోజీరావు గొప్ప దార్శనికుడని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శన



డాన్స్ చేసిన చిన్నారులతో ఆహుతులు

బత్తలపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

మండలకేంద్రంలో వెలసిన శ్రీలలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వరాలయంలో అమర కార్తికేయ డాన్స్ అకాడమి విద్యార్థులు నిర్వహించిన క్లాసికల్ డాన్స్ ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. శనివారం సాయంత్రం ఆలయంలో డాన్స్ మాస్టర్ అమర్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్‌బాబు, ఆయన సతీమణి జెడ్పిటిసి కోటి సుధ, తెలుగు యువత నాయకులు తాళ్లూరి సతీష్‌కుమార్, నెట్టెం రమణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన క్లాసికల్ డాన్స్ ఆకట్టుకుంది. అనంతరం డాన్స్ మాస్టర్ మాట్లాడుతూ వేసవి సెలవులలో బత్తలపల్లి పరిసరాలకు చెందిన విద్యార్థులు తమ అకాడమీలో క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ డాన్స్‌లలో శిక్షణ పొందారన్నారు.

శిక్షణ పూర్తీ చేసుకున్న విద్యార్థులతో శివుని ముందు క్లాసికల్ డాన్స్ చేయించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. డాన్స్ పూర్తయిన తరువాత చిన్నారులకు అతిథులు బహుమతులు అందజేశారు.

## గ్రామాలలో ప్రశాంతంగా జీవించండి

- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు.. ఎస్పీ మాధవరెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్.పి.

చెన్నేకొత్తపల్లి, జూన్ 8 ప్రభాతవార్త

గ్రామాలలో ప్రజలు అన్నదమ్ముల్లా ప్రశాంతంగా జీవించాలని, ఎవరైనా ప్రశాంతతకు భంగం కలిగిస్తే, గొడవలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఎస్పీ మాధవరెడ్డి హెచ్చరించారు. శనివారం శ్రీ సత్యసాయిజిల్లా ఎస్పి మాధవరెడ్డి రామగిరి సర్కిల్ పరిధిలో చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్యాదిండి గ్రామంలో ప్రజలతో గ్రామ సభ నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగింది గ్రామాలలో ఎటువంటి గొడవలు చేసుకోకుండా ప్రశాంతంగా జీవించాలని, అనవసరంగా ఆవేశాలతో హింసలు చెలరేగే విధంగా ప్రవర్తించకూడదని, వర్గాల మధ్య చిచ్చు రేపే విధంగా ప్రవర్తించకూడదన్నారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణానికి భంగం కలగించకూడదని, అలా కాదని గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడమైందన్నారు. అలాగే మండల పరిధిలో క్యూఆర్‌టి టీమ్స్ పోలీస్ మొబైల్ పార్టీలు గస్తి తిరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి జిల్లా అడిషనల్ ఎస్పి శ్రీవిష్ణు, రామగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివాంజినేయులు, అలాగే చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పుట్టపర్తి స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

## రామోజీరావు లేనిలోటు పూడ్చలేనిది

-భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



రామోజీరావు భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 8 ప్రభాతవార్త

బహుముఖ ప్రజ్ఞాశాలి, మీడియా దిగ్గజం, రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు లేనిలోటు పూడ్చలేనిదని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. అనారోగ్యంతో మరణించిన రామోజీరావు భౌతికకాయాన్ని శనివారం సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మీడియా దిగ్గజం రామోజీరావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కఠోర సాధనలతో మీడియా, సినీ రంగంలో ఎంతో ఎత్తుకెదిగిన ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శప్రాయమని కొనియాడారు.

## వైకాపా నేత మృతి పట్ల మాజీ ఎంపి నివాళులు



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపి తలారి రంగయ్య

శెట్టూరు, జూన్ 8 ప్రభాతవార్త

శెట్టూరు మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో ఎన్నికల ఫలితాలు చూస్తూ భావోద్వేగానికి గురై గుండెపోటుతో మరణించిన వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు హరిజన లక్ష్మయ్య కుటుంబాన్ని స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అన్ని విధ్యాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. తలారి రంగయ్యతోపాటు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ తిప్పేస్వామి, శెట్టూరు మండలం మాజీ కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, బోయ తిప్పేస్వామి, ఎంఎస్.హనుమంత రాయుడు, గొర్ల గంగాధర్, ప్రతాప్, కాశిం, ఈరన్న, రాజు పాల్గొన్నారు.

## రామోజీరావు సేవలు అమోఘం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జిల్లా బెర్నలిస్టుల సంఘ ఉ పాధ్యక్షులు లింగప్రసాద్ పత్రిక రంగంలో నూతన పుంతలు తొక్కించి అక్షర యోధులు, పద్మభూషణ్ రామోజీరావు శనివారం అస్తమించడం బాధాకరమని ప్రపంచానికి తెలుగు ధనాన్ని తెలియచెప్పినవాడు, తన ఫిల్మమసిటీ ద్వారా తెలుగు వారి గౌరవాన్ని పెంచిన ఆయనలేని లోటు తీరనిదని సంతాప సభ చల్లా కాంప్లెక్స్‌లో నిర్వహించడం అందులో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్; జిల్లా వినియోగదారుల సంఘ గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, ఓబుళరాజు, చాపిరి హనుమంతరెడ్డి, విలేకరులు రూపేష్, షఫీ, రోజ్లీ, రాజేష్, పిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, మదర్ తెరిసా మహిళా సంఘ అధ్యక్షురాలు, సెలిన చౌదరి, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, కరణం మల్లికార్జునబాబు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## తేదేపా గెలుపుకు కీలకం మడకశిర మున్సిపాలిటీ గుండుమల జంబులబండ

మడకశిర జూన్ 08 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంఎస్.రాజు గెలుపుకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఓట్లు వేసిన ముఖ్యంగా గెలుపుకు మడకశిర మున్సిపాలిటీ, గుండుమల, జంబులబండ మెజార్టీ ఓట్లే కీలకమై విజయాన్నందిచాయి. మంగళవారం 13వ తేదీ జరిగిన ఎన్నికల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగినప్పటికి ఎంఎస్.రాజు గెలుపుపొందారు. మడకశిర మున్సిపాలిటీ 1955, గుండుమల 878, జంబులబండ 572 ఓట్లే విజయభూమిక పోషించాయి. అతితక్కువ వ్యవధిలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొంది 351 ఓట్ల మెజర్టీతో ఎంఎస్.రాజు గెలుపొందారు.

## కార్పోరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా

అగళి, జూన్ 8 ప్రభాతవార్త

వక్కలిగ కార్పోరేషన్ డైరెక్టర్ ఎస్ఆర్.దేవరాజు తన పదవికి రాజీనామా చేశారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంబంధిత శాఖ వారు సదరు దేవరాజును కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. ఐదేళ్లపాటు తన పదవికి న్యాయం చేశానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి ఓడిపోవడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఎస్ఆర్ దేవరాజు తెలిపారు.

# అక్షర యోధుడికి ఘన నివాళులు



రామోజీ రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పార్థసారధి

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త

అక్షర యోధుడు, ఈనాడు, మార్గదర్శి చైర్మన్ రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని బిజెపి మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్‌లు పేర్కొన్నారు. శనివారం రామోజీరావు మృతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో, మున్సిపల్ కార్యా లయం ఎదుట ఉన్న వేరువేరుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రామోజీరావు తెలుగురాష్ట్రాలకు అందించిన సేవలు వెలకట్టలే నివన్నారు. పత్రికా రంగానికి, మీడియాకు ఒక గుర్తింపు, క్యాతి తెచ్చిచన వ్యక్తి రామోజీరావు అని కొని యాడారు. రాష్ట్ర ప్రయోజ నాల కోసం, ప్రజల కోసమే ఆయన అక్షరం కదిలిందన్నారు. ఆయన లేని లోటు పత్రికా లోకానికి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని, సత్యసాయి జిల్లా మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు యల్లమరాజు అన్నారు. ఆయన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ వాటిని లెక్క చేయ కుండా ఒక లక్ష్యంతో పట్టుదలతో ఉన్నతస్థానానికి చేరుకుని తన సంస్థలను అత్యున్నత శిఖరాల్లో అగ్రగామిగా నిలబెట్టిన మహావ్యక్తి రామోజీరావు అన్నారు. రామోజీ రావు లాంటి వ్యక్తి మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, ప్రజల గుండెల్లో శాశ్వితంగా నిలిచిపోయాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి నాయకులు రాజశేఖర్‌బాబు, రాజేంద్ర, ఇంతియాజ్, మనోజ్, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో.. రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటు : సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయాదవ్ పేర్కొన్నారు. స్థానిక సిపిఐ క ఆర్యాలయంలో సిపిఐ కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేమ యాదవ్ మాట్లా డుతూ.. ప్రజా పక్షపాతి, అలుపెరుగని అక్షరయో ధుడు అన్నారు. జనహి తమే తన అభిమతంగా జీవితాంతం నిబ ద్ధతతో పని చేసిన రామోజీరావు మనకు మార్గదర్శి అని ప్రజా స్వామ్య పరి రక్షణకు ఆయన ఉద్యమ స్ఫూర్తితో పని చేశారని ఆయన సేవలను కొనియాడారు.

## టిడిపి నాయకుల అరాచకాలను అరికట్టడండి

### - జిల్లా ఎస్పీకి వైఎస్ఆర్‌సిపి నాయకులు ఫిర్యాదు



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైఎస్ఆర్‌సిపి నేతలు, కార్య కర్తలపై టిడిపి కార్యకర్తలు చేస్తున్న దాడులను వైసీపీ నాయకులు తీవ్రంగా కండించారు. కదిరి నియోజ కవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆ పార్ట రాష్ట్రప్రధాన కార్యదర్శి వజ్రభాస్క ర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఛాంద్‌బా షా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ శనివారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని ఎస్పీ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. జూన్ 4 నుంచి నియోజకవర్గంలో కొందరు టిడిపి కార్యకర్తలు దాడులు చేస్తూ అలజడులు సృష్టించడంతోపాటు సామాన్యులు సైతం భయాందోళనలను గురి చేస్తున్నారన్నారు. పదేపదే కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, లీగల్ సెల్‌లో కేశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఫైజుల్లా, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ మూడవసారి బాధ్యతలు చేపట్టడంతో అభినందనలు

కదిరి, జూన్ 8 ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టడం పట్ల కదిరి బిజెపి నాయకులు ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక బిజెపి రాష్ట్ర నాయకులు ఉత్తమరెడ్డి ఆధ్వర్య ంలో కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ నెల 9న ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న నరేంద్రమోదీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజినేయులు, మైనార్టీ నాయకులు మైనుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపాలపాటి ఆంజనేయస్వామికి మొక్కుబడి చెల్లించిన జున్ను మల్లమ్మ



101 టెంకాయలు కొట్టి ముక్కుబడి తీర్చుకుంటున్న జున్ను మల్లమ్మ

నల్లచెరువు,

జూన్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రసిద్దిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు చెవిటివారిపల్లికి చెందిన టిడిపి మహిళా సీనియర్ నాయ కులు జున్ను మల్లమ్మ కంది కుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా గెలవాలని స్వామివా రికి మొక్కుకోవడంతో కందికుంట ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా శనివారం 101 టెంకాయలు కొట్టి తన మొక్కుబడి తీర్చుకు న్నారు. ఈ సందర్భంగా జున్ను మల్లమ్మ ఆంధ్రరాష్ట్ర ప్రజల కల నెరవేరిందని, అభివృద్ధికి మారుపేరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవిటి శ్రీనివాసులురెడ్డి, చం ద్రశేఖర్‌రెడ్డి, జును ్న విశ్వనాథ్, రామ్మోహన్, బాలకృష్ణ, ఆనంద్, సురేష్‌లతో పాటు టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకున్న విశాఖపట్నం సీనియర్ సివిల్ జడ్జ్



స్వామివారి దర్శనం చేసుకుంటున్న విశాఖపట్నం సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు

నల్లచెరువు,

జూన్ 8, ప్రభాతవార్త:

మండల పరిధిలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీపాలపాటి దిన్నె ఆంజనే యస్వామి దేవాలయంను శనివారం ప్రస్తుత విశాఖపట్నం సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ వెంకటేశ్వర్లు తన కుటుంబంతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. శనివారం సందర్భంగా స్వామివారికి ఉదయం నుండి ఆలయ శుద్ధి, అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలత పాటు ప్రత్యేక పూజలు, ధూపదీప నైవేధ్యాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు సేవించారు. ప్రస్తుత విశాఖపట్నం సీనియర్ జడ్జ్ వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మెన్ భాస్కర్‌రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా సన్మానించి ప్రసాదాలు అందజే శారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాధులు విచ్చేసి స్వామివారిని సేవలో పాల న్నారు. ఆలయ ప్రాంగణం శ్రీరాముని నామస్మరణతో మారుమ్రోగింది.

## రైతులు సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి



వ్యవసాయ అధికారి లోక్వేర్‌రెడ్డి

నంబులపూలకుంట,

జూన్ 8, ప్రభాతవార్త:

రైతులు సేంద్రియ ఎరువులతోనే పండిచుకుంటే అధిక దిగుబడులు వస్తా యని ఎన్‌పికుంట వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి శనివారం తెలియ జేశారు. మండల పరిధిలోని 10 రైతు భరోసా కేంద్రాలలో వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైతు భరసా కేంద్రాలలో కందులు కూడా లభ్యమవుతున్నాయనీ, ప్రత్యామ్నాయ పంటలుగా ఈ కందులను వేసుకోవచ్చాన్నారు. రసాయనిక ఎరువులు తగినంతగా మాత్రమే పంటకు వాడుకోవాలని తెలిపారు. గత సంవత్స రం లో మండలంలో 4128 హెక్టర్ల విస్తీర్ణంలో వేరుశనగ పంటలను వేయడం జరిగిందని, సకాలంలో వర్షాలు రాకపోవడంతో నష్టాలపాలు కావడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతు భరోసా కేంద్రాలలో పంట విషయం లో తగిన సలహాలు, సూచనలు కొరకు, అదేవిధంగా ఉద్యాన పంటలకు సహాయ సలహాల కొరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సంవత్సరం అనుకున్న విధంగా వర్షాలు పడ్డాయనీ, రైతులు పంట వేసేందుకు అన్ని పనులు ప్రారంభించుకోవడానికి అవకాశం ఉందని, ఈ సారి వేరుశనగ విత్తే ప్రతి రైతు రాజులేనని తెలిపారు.

## లోకేష్‌ను కలసిన టిఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు

ఓబుళదేవరచెరువు, జూన్ 8, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్ యక్షుడు కే అక్కులప్పనాయక్ శనివారం ఉండవల్లి సిఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాదించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం కూటమి రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే, పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుందన్నారు. వైకాపా ప్రజావ్యతిరేక విధానాలు, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించకపోవడం వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ప్రజులు కల్పించారని లోకేష్‌కు వివరించారు. మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలని, అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని లోకేష్‌ను కోరామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచి స్థానం కల్పించి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## 16న వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన



వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న దాత గౌడ్

ఓబుళదేవరచెరువు, జూన్ 8, ప్రభాతవార్త : మండల కేంద్రానికి సమీపంలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 16 ఆదివారం కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలి పారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ దాత హెడ్‌కానిస్టేబుల్ గౌడ్ చేతుల మీదుగా జలాలలో శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి పుల్లప్ప, టైలర్ నిజాం, కదిరి జోగి శ్రీదేవి ఫౌండేషన్ ఛైర్మెన్ కోడూరు శ్రీకాంత్, ఈశ్వరమ్మ ఆలయ పూజారి వెంకటరమణ, ధర్మప్రచార మండల ప్రముఖ్ సుబ్బరాజు, టైలర్ రాము, మల్లెల రమేష్, రాధాకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథస్వామి



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్,

జూన్ 8 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనా థస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్ద ఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది కాశీం పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘననివాళి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూన్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తేదేపా నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈనాడు సంస్థల అధినేత కృషివ లుడు, తెలుగుజాతి కీర్తిని పతాకస్థాయికి తీసుకెళ్లిన మహా మనిషి రామో జీరావు అని నాయకులు కొనియాడారు. ఆయన మరణం పత్రికారంగానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివశంకర్‌రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్‌నాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, రవిచంద్రనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ ఆదినారాయణరెడ్డి, నాగరంగయ్య, రామాంజి, వెంకటనాయుడు, తీర్థమయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులురెడ్డి, బాలాపురం శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి పథకం పైపులైన్, పంప్‌హౌస్‌ను పరిశీలించిన తేదేపా నాయకులు



పంప్‌హౌస్‌ను పరిశీలిస్తున్న నాయకులు

పుట్లూరు, జూన్ 8 ప్రభాతవార్త

చిత్రావతి నది నుండి 14 గ్రామాలకు తాగునీరు అందించే డ్రింకింగ్ వాటర్ స్కీం పైపులైన్‌తో పాటు పంప్‌హౌస్‌ను మండల తేదేపా నాయకులు శనివారం పరిశీలించారు. పైపులైన్ పనిచేయక పోవడంతో పరిశీలించి మరమ్మతులు చేయించారు. అలాగే పంపు హౌస్‌ను కూడా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యల్లనూరు ఏపి సెబ్ ఎఇ పద్మనాభరెడ్డి, లైన్‌మెన్ ఉదయ్, కాంట్రాక్టర్ జయరామిరెడ్డి, తేదేపా నాయకులు కులశేఖర్‌రెడ్డి, రామచంద్ర, వాసురెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, జయచంద్రారెడ్డి, తిరుపతి, మధు, భాస్కర్, రామ్మోహన్, జనార్ధన్‌రెడ్డి, చంద్ర, శివయ్య, మురళి, రామానాయుడు, మోహన్‌నా యుడు, రామయ్య, రమణయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటక వార్తలు

## శ్రవణబెళగొళ జైనమఠం ట్రస్టుసభ్యుడి మృతి :



దేవేంద్ర కుమార్ (ఫైల్ ఫోటో)

శ్రవణబెళగొళ(హాసన్‌జిల్లా ), జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి :హాసన్ జిల్లా చెన్నరాయపట్టణ తాలూకాలోని శ్రవణబెళగొళ భగవాన్ బాహుబలి జైన మఠం ట్రస్టు సభ్యులు దేవేంద్ర కుమార్ మృతి చెందారు. శనివారం ఆయన అంత్యక్రియల్ శ్రవణ బెళగొళలో జరిగాయి. దేవేంద్ర కుమార్ ఇంతకు ముందు పోస్టల్ అధికారిగా రిటైర్ అయిన తరువాత శ్రవణబెళగొళ మఠం ట్రస్ట్ సభ్యులుగా సేవలు అందిస్తున్నారు. ఆయనకు (63)సంవత్సరాలు. మృతుడికి భార్య కొడుకు ఉన్నారు. డిజైఎంఐఎంసి ట్రస్టు ద్వారా పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ట్రస్టుసభ్యుడు దేవేంద్రకు మార్ మృతికి జైనమఠం స్వామిజీ అభినవ చారుకీర్తి భట్టారక స్వామి, శ్రవణబెళగొళ ఎంఎల్ఎ సిఎన్ బాలకృష్ణ తదితరులు సంతాపం సూచించారు.

## కోలారు జిల్లాలో కేంద్ర జలశక్తి ఆయోగ్ అధికారుల పర్యటన

కోలారు, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : కోలారు జిల్లాలోని బంగారుపేట తాలూకాలో కర్ణాటక సర్కారు యరగోళ డ్యాంను నిర్మించి అక్రమంగా నీరు సేకరించిందని తమిళనాడు చేసిన ఆరోపణల మరకు కేంద్ర జలశక్తి ఆయోగ్ సభ్యులు శనివారం కోలారు జిల్లాలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. యరగోళ్ డ్యాంలో నీటిని సేకరించి తమిళనాడుకు వెళ్లాల్సిన నీటికి అడ్డుకట్ట కట్టారంటూ తమిళనాడు సర్కారు ఇటీవల కేంద్ర సర్కారుకు ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణల్లోని నిజానిజాలు తెలుసుకునేందుకు జలశక్తి ఆయోగ్ సభ్యులు అధికారులు ఇవాళ స్థలానకి వచ్చి పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులను అవలోకించారు. యరగోళ డ్యాంలో సేకరించిన నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిచేందుకు కర్ణాటక సర్కారు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని తమిళనాడు సర్కారు కేంద్రానికి ఫిర్యాదు చేసింది. చిక్కబళ్లాపురలోని నందికొండల్లో పుట్టిన పెన్నా నదికి ఉప విభాగం ఉన్న కాలువ ద్వారా కోలారు జిల్లాలోని యరగోళ డ్యాంకు నీరు వచ్చి చేరుతోంది.

## బెళగావి జిల్లాలో బస్‌ఢీకొని మైటారుసైకిలిస్టు మృతి

బెళగావి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : బెళగావి జిల్లా ఖానాపూర్ తాలూకా కె.హొసళ్లి గ్రామం వద్ద శనివారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిలిస్టు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కె.హొసళ్లికు చెందిన విఠలోబా అనే యువకుడు ఈ ఉదయం మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా ఎదురు నుంచి వచ్చిన ప్రవేట్ బస్సు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విఠలోభా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## తుమకూరు విద్యార్థినుల హాస్టల్‌లో విద్యుదాఘాతం తగలబడిన హాస్టల్

తుమకూరు, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : తుమకూరు లోని పియూసి విద్యార్థినుల హాస్టల్‌లో శనివారం వేకువజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు రాజుకుని హాస్టల్‌లోని పలు గదుల్లోని సామాగ్రి మంటల్లో తగలబడిపోయాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తుమకూరులోని పియు విద్యార్థినుల వసతి గృహం హాస్టల్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో భయభీతులైన యువతులు తాము కట్టుబట్టలతో హాస్టల్ బయటకు పరుగులు తీశారు. ఈసమాచారం తెలుసుకున్న అగ్నిమాపక దళం స్థలానికి హాజరై మంటలను అదుపులోనికి తెచ్చింది. జిల్లా అధికారులు స్థలానికి హాజరై విద్యార్థినులకు వేరేచోట వసతి ఏర్పాట్లు కల్పించారు.

## హొళెనరసీపురలో ప్రజ్వల్ సమక్షంలో పంచనామా జరిపిన సిట్ అధికారులు:

హాసన్, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : కెఆర్‌నగర్ మహిళ కిడ్నాప్ కేసుకు సంబంధించి ఎస్ఐటి అధికారులు శనివారం మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను హాసన్ జిల్లా హొళెనరసీపురకు తీసుకువచ్చి అతడి సమక్షంలో మహజరు నిర్వహించారు. హాసన్‌లోని ఎంపీ నివాసంలో ప్రజ్వల్ యువతిని రేప్‌చేశాడన్న అభియోగంపైన ఆధారాల కోసం మహజరు నిర్వహించి పలు విలువైన సాక్ష్యాలు సేకరించారు. ఆతరువాత అతడిని హొళె నరసీపుర పట్టణానికి కూడా తీసుకువెళ్లి అక్కడ అతడి నివాసంలో సోదాలు నిర్వహించారు. ఇన్నిరోజులు ప్రజ్వల్ అందుబాటులో లేకపోవటంతో అతడిని హాసన్ జిల్లాకు తీసుకువెళ్లి స్థల విచారణ జరిపి సాక్ష్యాలను సేకరించే పనిలో ఎస్ఐటి అధికారులు ఉండిపోయారు. బెంగళూరు ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను ఈనెల పదో వరకు ఎస్ఐటి కస్టడికి అప్పగించటంతో అధికారులు అతడి నుంచి సమాచారం సేకరించి బలమైన సాక్ష్యాధారాలను రూపొందిం చేందుకు కసరత్తు జరుపుతున్నారు. ప్రజ్వల్‌ను స్థలంలో ప్రశ్నించిన అధికా రులకు తనకు ఈకేసుకు ఎలాంటి సంబంధం లేదని ఒకే ఒక్క సమాధానం ఇస్తుండటంతో అధికారులు సాక్ష్యాల కోసం అతడు సంచరించిన స్థలాలకు తరలివెళ్లి ఆధారాలు సేకరిస్తున్నారు. పదో తేదీ నాటికి ఈ సాక్ష్యాధారాల ఆధారంతోనే ప్రజ్వల్‌కు జైలుశిక్ష విధించాలా లేక బెయిల్ ఇవ్వాలా అనేది నిర్ధారణ కానుంది.

## మైసూరు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి అభ్యర్థి హతాశతో గ్యారంటీ స్కీంలు నిలిపివేయాలని డిమాండ్




కాంగ్రెస్ లక్ష్మణ్

మైసూరు, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : మైసూరు కొడగు లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ అభ్యర్థి ఓటర్లపైన అక్కసు వెళ్లగ్రక్కాడు. కాంగ్రెస్ అభ్యర్థి ఎం.లక్ష్మణ్‌కు ఈ ఎన్నికల్లో 6.30లక్షల ఓట్లు పడినా కూడా తన ఓటమికి గ్యారంటీ స్కీముల లబ్దిదారుల కారణమంటూ అక్కసు వెళ్లబోసుకున్నాడు. మైసూరు జిల్లా ప్రజలు సిఎం సిద్దరామయ్యకు మద్దతు ఇవ్వకుండా బిజెపి వారిని గెలిపించి మోసగించారని వాపోయారు. సిద్దరామయ్య ఈ జిల్లా ప్రజల కోసం అయిదు గ్యారంటీ స్కీముల ద్వారా కోట్లాది రూపాయల సాయం అందించినా కూడా ఓటర్లు తనను ఈసారి గెలిపించకుండా మోసగించారని ఆరోపించారు. సదరు అభ్యర్థి మరో అడుగు ముందుకు వేసి సిద్దరామయ్య వెంటనే అయిదు గ్యారంటీ స్కీములను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల ఓటమిని క్రీడా మనోభావంతో తీసుకుని పనిచేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కర్ణాటక కాంగ్రెస్ పరాజిత అభ్యర్థులకు హితవు పలికిన 24గంటల్లోనే మైసూరు పరాజిత అభ్యర్థి కాంగ్రెస్ సర్కారు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వెంటనే నిలిపివేయాలని కోరటం శోచనీయం. దీనిపై పార్టీ నాయకత్వం ఏలా స్పందిస్తుందో వేచి చూడాలి.

## మహారాష్ట్రలో విస్తారంగా వానలు :ఆలమట్టిడ్యాంకు పెరుగుతున్న వరదనీరు :

విజయపుర, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : విజయపుర జిల్లాలోని ఆలమట్టి డ్యాంకు వరదనీరు వచ్చి చేరుతోంది. డ్యాం అధికారులు శనివారం తెలిపిన వివరాల మేరకు పొరుగున ఉన్న మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పైనుంచి వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో ఆలమట్టి డ్యాం నీటి మట్టం పెరుగుతోందని చెప్పారు. శనివారం డ్యాంకు ఎగువ నుంచి 2578 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో అధికృతంగా ఆలమట్టి ఆనకట్టకు నేటి నుంచి వరదనీరు సేకరణ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ వేసవిలో డ్యాంలో నీటి మట్టం చాలావరకు పడిపోయింది. పంటల సాగుకు కనీసం జీవాలకు త్రాగునీరు అందించేందుకు వీలు లేకపోవటంతో ఈ ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తాయి. విజయపుర జిల్లాలో వానల రాకతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పునాస పంటలుగా వేరుశనగ, పొద్దుతిరుగుడు పూల సాగు చేస్తున్నారు. రైతులు వ్యవసాయ పనులకు సిద్ధమయ్యారు.

## రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరనిలోటు



రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, జూన్ 8 ప్రభాతవార్త

ఈనాడు సంస్థ అధినేత రామోజీరావు మృతి పత్రికారంగానికి తీరని లోటని మండల తేదేపా నాయకులు పేర్కొన్నారు. రామోజీ రావు మృతి పట్ల మండల కేంద్రం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు సదాశివారెడ్డి, సుబ్బారెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## చామరాజనగర జిల్లాలో మర్యాద హత్యలు :ఒకరి మృతి

చామరాజనగర, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : మైసూరులో ఒక యువకుడు యువతిని ప్రేమించి ప్రవేట్ సమయంలో తీసిన ఫోటోలతో బెదిరించగా యువతి కుటుంబీకులు మర్యాద పోతుందని అవమానం భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన ఉదంతం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చామరాజనగర జిల్లా మలేమహదేశ్వర హిల్స్ ప్రాంతంలోని తాళెబెట్ట గ్రామంలోని మహదేవనాయక్ తన కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. ఇతడి కుమార్తె మైసూరులో చదువుకుంటూ ఒక యువకుడితో ప్రేమలో పడింది. సదరు యువతితో యువకుడు జరిపిన ప్రవేట్ క్షణాలను మొబైల్‌తో చిత్రీకరించి యువతి నుంచి పెద్దమొత్తంలో డబ్బు డిమాండ్ చేశాడు. దీంతో ఈ సమాచారం యువతి తల్లితండ్రులకు తెలియటంతో వారంతా శుక్రవారం రాత్రి తమ ఇంట్లో విషం తీసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ సమాచారం శనివారం ఉదయం బయటకు పొక్కటంతో స్థానికులు సదరు కుటుంబాన్ని వైద్యచికిత్స కోసం చామ రాజ నగర్‌కు తరలించారు. అక్కడ యువతి తండ్రి మహదేవనాయక్ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని యువకుడి కోసం గాలిస్తున్నారు.

## భార్యతో అక్రమ సంబంధం వ్యక్తిని నరికి ముక్కలు చేసిన హంతకుడు అరెస్టు :

బెంగళూరు, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు నగరంలోని రామమూర్తి నగర్‌లో శనివారం ఒక హంతకుడు ఒకరిని హత్యచేసి ముక్కలు ముక్కలుగా నరికి ప్లాస్టిక్ సంచుల్లో అవయాలను సేకరించి పెద్ద మోరీలో పడేసి పరారయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామమూర్తి నగర్‌కు చెందిన మాధవరావు అనే దుండగుడు తన భార్య శ్రీనాథ్ అనే యువకుడితో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆగ్రహించి యువకుడిపై వేటకొడవలితో దాడి చేసి ముక్కలుముక్కలుగా నరికాడు. అయితే సదరు హంతకుడు వద్ద శ్రీనాథ్ అనే యువకుడు 5లక్షల చీటి వేశాడని సదరు చీటి ముగిసిపోయిన తరువాత చీటి యజమాని డబ్బు ఇవ్వకుండా సతాయించటంతో గొడవలు జరిగాయని పోలీసులు చెబుతున్నారు. బకాయిలు పడ్డ చీటి సొమ్మును ఇస్తానని తన ఇంటికి పిలిపించుకున్న మాధవరావు ఈ అర్ధరాత్రి శ్రీనాథ్‌ను హత్యచేశాడు. హత్య జరిగిన చోట ఎలాంటి ఆధారాలు లభించకూడదని హతుడ్ని ముక్కలు ముక్కలుగా నరికి అవయవాలను మూడు ప్లాస్టిక్ సంచుల్లో నింపుకుని సమీపంలోని పెద్ద మురుగునీటి కాలువలో పారేసి పరారయ్యాడు. ఈ ఉదయం అక్కడి స్థానికులు పెద్దమోరీలో ప్లాస్టిక్ సంచులు పడి ఉన్నాయని రామమూర్తినగర్ పోలీసులకు సమాచారం ఇవ్వటంతో పోలీసులు స్థలానికి వచ్చి హతుడి అవయవాలను బయటకు తీశారు. ఆతరువాత దీనికి కారణమైన హంతకుడు మాధవరావును కొద్ది గంటల్లోనే అరెస్టు చేశారు.

## మైసూరులో గుజరి అంగట్లో మంటలు లేచి ప్రేలిపోయిన క్లోరీన్ సిలిండర్లు :

మైసూరు, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి : మైసూరు పట్టణంలోని హాళెకేసర ప్రాంతంలోని ఒక పాతసామాన్ల అంగడిలో విద్యుదాఘాతం వలన మంటలు లేచి అపార ఆస్తినష్టం సంభవించింది. మహమద్ అనే వ్యాపారి ఇటీవల దావణగెరె నుంచి పాత సిలిండర్లను కొనుగోలు చేసి గుజరి అంగట్లో సేకరించాడు. శనివారం వేకువజామున అంగట్లో మంటలు రాజుకుని అవి పక్కనే ఉన్న మందులషాపు ఇతర అయిదు అంగళ్లకు వ్యాపించటంతో ఆ ప్రాంతం అంతా దట్టమైన పొగ అలుముకుంది. పాత సామాన్లు సేకరించే కుర్రాళ్లు దావణగెరె నుంచి తెచ్చిన క్లోరీన్ సిలిండర్లను బాగు చేయకపోవటంతో మంటల వలన క్లోరీన్ గ్యాసు లీకై ఆప్రాంతం అంతా వ్యాపించింది. దీంతో అక్కడి నివాసులు సుమారు 40మందికి కళ్లుమండటం, వాంతులు కావటంతో ప్రజలు గుజరి అంగడి నుంచి విషవాయువులు వ్యాపిస్తున్నాయని భయపడి బయట ప్రాంతాలకు పరుగు లు తీశారు. ఈసమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది స్థలానికి ఫైరింజన్లతో వచ్చి మంటలను అదుపుచేశారు. స్థలంలో ఘాటైన వాయువు ఉన్నట్లు తెలియటంతో ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే పరిహార చర్యలు చేపట్టారు. గుజరి అంగడిలోని పాత సిలిండర్ల నుంచి లీకైన గ్యాసు వలనే అక్కడ సమస్య వచ్చిందని అధికారులు చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది గుజరి అంగడిలోని క్లోరీన్ నిల్వ ఉన్న పాత సిలిండర్లను స్వాధీనం చేసుకుని దూరంగా తరలించారు. అస్వస్థతకు గురైన ప్రజలకు సమీపంలోని సర్కారు ఆసుపత్రిలో చికిత్స ఇప్పించారు. పోలీసులు ఈమేరకు కేసు నమోదు చేసుకుని గుజరి అంగడి ఓనరుని విచారణ జరిపారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు. మంత్రి శరణప్రకాష్‌పాటిల్ :




శరణ ప్రకాష్

బెంగళూరు, జూన్8, ప్రభాతవార్తప్రతినిధి : వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల్లో నాకు ఎలాంటి సంబంధం లేదని కర్ణాటక కౌశల్య అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ శరణప్రకాష్ పాటిల్ చెప్పారు. ఆయన శనివారం బెంగళూరు విధానసౌధలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల్లో పాల్గొన్న వారితో నాకు ఎలాంటి సంబంధం లేకపోయినా ప్రతిపక్ష బిజెపి నాపై అనవసరంగా ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఈ సంస్థ నిధుల అక్రమాలు వెలుగులోనికి వచ్చిన తరువాత నేను సదరు సంస్థ అధ్యక్షుడితో సమావేశమై సాక్ష్యాలు నాశనం చేసేందుకు ప్రయత్నించానని ప్రతిపక్ష బిజెపి ఆరోపిస్తుంది. వారు కావాలంటే నేను సమావేశం జరిపిన రోజు నా ఆఫీసులోని సిసి టివీ ఫుటేజీ తీసుకుని పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. నేనే ఏమైనా అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే ఎలాంటి శిక్ష కైనా సిద్దంగా ఉన్నానని చెప్పారు. ప్రతిపక్ష బిజెపి కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలు కావటంతో అక్కడి కాంగ్రెస్ నాయకులపైన కక్ష కట్టిందని ఆరోపించారు. వాల్మీకి కార్పొరేషన్ నిధుల అక్రమాల గురించి ఎస్ఐటి దర్యాప్తు చేస్తోంది. వారే అన్ని చూసుకుంటారని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

## సైబర్ నేరాలపై ఫిర్యాదుకు 1930 హెల్ప్‌లైన్

### - జిల్లా పోలీసుశాఖచే సార్వజనికుల కోసం డిజిటల్ లైటింగ్‌తో అవగాహన



1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను డిజిటల్ లైట్స్‌తో అలంకరించినప్పటి దృశ్యం

బళ్లారి, జూన్08, ప్రభాతవార్త;

ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతుండడంతో సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీసుశాఖ 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను డిజిటల్ లైట్ల వెలుగుతో సార్వజనికులను ఆకర్షించే విధంగా నగరంలోని ఎస్పీ సర్కిల్‌లో ఏర్పాటు చేశారు. తమ ఖాతాల్లో డబ్బు కోల్పోయినవారు, వివిధరీతుల్లో ఫోన్లద్వా వివిధరీతుల్లో మభ్యపెట్టి ఓటీపీ నంబర్‌తో వ్యక్తుల బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు దొంగలించే సైబర్ నేరగాళ్లబారిన పడకుండా సార్వజనికులు జాగ్ర త్తపడే విధంగా ఈ హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. సైబర్ నేరగాళ్లతో డబ్బు కోల్పో యిన వ్యక్తులు అప్పటికప్పుడు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సార్వజనికులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ నంబర్ తొలుత బెంగళూరు కంట్రోల్ పాయింట్ వారు రిసీవ్ చేసుకుంటారని, అనంతరం వివరాలు తమ జిల్లా పోలీసుశాఖకు అందుతుందని, తదనంతరం కేసు నమోదు చేసుకుని తాము దర్యాప్తు చేపడతామన్నారు. సార్వజనికులు ఈ సౌలభ్యాన్ని విని యోగించాలని పేర్కొన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల ఫోన్ కాల్స్‌ను రిసీవ్ చేసుకో కూడదని, వంచనకు గురైతే తప్పనిసరిగా ఈ ఫోన్ నంబర్‌కు ఫిర్యా దు చేయాలని సార్వజనికుల కోసం సర్కిల్‌లో ఈ నంబర్‌ను పెట్టినట్లు ఎస్పీ తెలిపారు.

## రామోజీరావు మృతి పట్ల రాఘవ మెమోరియల్ శ్రద్ధాంజలి

బళ్లారి, జూన్08, ప్రభాతవార్త; ఈనాడు పత్రికాధిపతి, మార్గదర్శి గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల నగరంలోని బళ్లారి రాఘవ మెమోరియల్ అసోసియేషన్ పదాధికారులచే సంతాపసభ ఏర్పాటు చేశారు. స్థానిక రాఘవ కళామందిరంలో శనివారం సాయంత్రం 6 గంటలకు సంస్థ కార్యదర్శి ఎన్.ప్రకాష్, అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప, చెల్ల అమరేంద్రనాథ్‌చౌదరి, ఎన్.బసవరాజ్‌లు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పిం చారు. రామోజీరావు వ్యక్తి కాదని, పత్రికా రంగంలో, వ్యాపార రంగంలో మహాశక్తి అని, ఆయన లేని లోటు తీర్చలేనిదని కార్యదర్శి ఎన్.ప్రకాష్ తెలిపారు. ఈనాడు, మార్గదర్శి సంస్థలు స్థాపించి వేలాది మందికి జీవనో పాధి కల్పించి అతి సాధారణ వ్యక్తిగా జీవనం గడుపుతూ ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రామోజీరా వును విశిష్టమైన వ్యక్తిగా ప్రజలు అభిమానిస్తారని తెలిపిన ఆయన, రామోజీరావు సాధించిన ఘనతను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు.

